# డిసెంబర్ లోగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల పనులు పూర్తి చేయాలి : కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున నూకపల్లి లో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలలో 32.36 కోట్లతో జరుగుతున్న పనులను

మిగతా 2 లో...





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 26 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 6



# మహిళల ఆరోగ్యం కోసమే శుక్రవారం సభ

**హుజురాబాద్, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి:**

పోషకాహార లోపం బారిన పడకుండా మహిళలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకే 3 నెలల కిందట శుక్రవారం సభ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. అంగన్ వాడీ కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే శుక్రవారం సభకు మహిళలు తప్పనిసరిగా రావాలన్నారు. దీంతో పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల పై అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. మహిళలు మొదట తమ ఆరోగ్యంపై దృష్టిసారించాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద ప్రభుత్వ ఆసుపత్రుల్లో 52 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని.. మహిళలందరూ మూడు నెలలకోసారి వెళ్లి వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు.. ఇవే పరీక్షలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేయించుకుంటే సుమారు రూపాయలు 40 వేలకు పైన అవుతాయన్నారు. మనకు వచ్చే వ్యాధులను ముందే గుర్తించి జాగ్రత్త పడాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూళ్ళుగా అప్‌గ్రేడ్ చేసి టీచర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులను కేంద్రాలకు విధిగా పంపించాలని తల్లులకు సూచించారు. భ్రూణ హత్యలు పాపమని.. కడుపులో ఉన్న బిడ్డ ఆడపిల్ల అని తెలిస్తే బయటి ప్రపంచం చూడనివ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్ల అయినా మగ పిల్లాడు అయినా ఒకేలా చూడాలన్నారు. భ్రూణ హత్యలు జరగకుండా ప్రజలను చైతన్యవంతం చేయాలని పాత్రికేయులకు విజ్ఞప్తి చేశారు.. అదనపు కలెక్టర్



మిగతా 2 లో...

# పోలీస్ అమరులను స్మరిస్తూ సైకిల్ ర్యాలీ

## సైకిల్ ర్యాలీకి విశేష స్పందన

## పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి





**కరీంనగర్ క్రైం, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

పోలీసు అమరవీరులను స్మరిస్తూ కరీంనగర్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సైకిల్ ర్యాలీకి విశేష స్పందన లభించింది. పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ హెడక్వార్టర్స్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బస్ స్టాండ్ ఇన్ గేట్, ఇందిరా చౌక్, రాంనగర్ పాత లేబర్ అడ్డా మీదుగా, శివ థియేటర్ జంక్షన్, కెమిస్ట్రీ భవన్ మీదుగా, కోర్టు చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, టవర్ సర్కిల్, శాస్త్రిరోడ్, త్రీటౌన్ మీదుగా కమాన్ చౌరస్తా, వన్‌టౌన్ పోలీసు స్టేషన్ తిరిగి బస్ స్టాండ్ మీదుగా పోలీసు హెడ్ క్వార్టర్స్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ, సమాజంలో శాంతిభద్రతల స్థాపనకు పోలీసులు చేస్తున్న కృషిపట్ల ప్రజలకు అవగాహన కలిగే విధంగా ఈ సైకిల్ ర్యాలీ ఉపయోగపడుతుందని తెలిపారు. కమీషనరేట్ లోని అన్ని విభాగాలకు చెందిన పోలీసు అధికారులతో పాటు నగరంలోని పలువురు సభ్యులు పెద్దసంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏసీపీలు విజయ్ కుమార్ , మాధవి , నరేందర్ , వెంకటరమణ, కమిషనరేట్ లోని ఇన్స్పెక్టర్లు కోటేశ్వర్ , విజయకుమార్, జాన్ రెడ్డి, స్వామి , ప్రకాష్ గౌడ్ , రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్, కుమార స్వామి, జానీమియా , శ్రీధర్ రెడ్డి, సురేష్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ కేసుల చేదనలో రాష్ట్రంలో కరీంనగర్ కు మూడవ స్థానం



## నెలవారీ కమీషనరేట్ స్థాయి నేర సమీక్ష సమావేశం

## రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల అభినందనల వెల్లువ

## పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**కరీంనగర్ క్రైం, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

సైబర్ క్రైమ్ కేసుల చేదనలో, బాధితుల సొత్తును తిరిగి ఇప్పించుటలో రాష్ట్రంలో కరీంనగర్ కమీషనరేట్ మూడవ స్థానంలో నిలవడంతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు అభినందించినట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతిని తెలిపారు, కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలలో శుక్రవారం కమీషనరేటులోని అన్ని విభాగాల అధికారులు, ఇన్స్పెక్టర్లు, పోలీస్ స్టేషన్ ల ఎస్.హెచ్.ఓ.లతో కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ అధికారులందరికీ పలు కీలక సూచనలు చేసారు. చాలా కాలంగా పెండింగ్ లో వున్న కేసుల పై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలపై ఆరాదీశారు. అధికారులంతా ముఖ్యంగా అక్రమ కార్యకలాపాలపై

మిగతా 2 లో...

# డిసెంబర్ లోగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల పనులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి... )

జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రైనేజి, సెప్టిక్ ట్యాంకుల నిర్మాణం, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, రోడ్డు పనులను పరిశీలించి పనులను వేగవంతంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యతతో కూడిన పనులు చేయాలని, అదే విధంగా అధికారులు క్యూబింగ్ చేయాలని సూచించారు. అధిక లేబర్ ను సమకూర్చుకుని డిసెంబర్ నెల వరకు అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, ఈఈ పి.ఆర్. రెహమాన్, అశోక్ రెడ్డి హౌజింగ్, Dy.EE రాజేశ్వర్,, సంబంధిత అధికారులు, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం కోసమే శుక్రవారం సభ

(మొదటి పేజీ తరువాయి... )



ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ,ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉండి విద్యావంతురాలైతే కుటుంబం బాగుంటుందని...కుటుంబం బాగుంటేనే ఊరు..తద్వారా సమాజం బాగుపడుతుందన్నారు.మహిళలు తప్పనిసరిగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరి ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్ బాబు, డీఎంహెచ్ఓ సుజాత, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తహసీల్దార్ కనుకయ్య, అంగన్ వాడీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**హుజురాబాద్, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

మండల పరిధిలోని జూపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రాజపల్లి గ్రామం వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జూపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు అలుమల్ల శ్యాంసుందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వ మద్దతు ధర చెల్లించి సకాలంలో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వం నిర్ణయించిన ధర పలికే విధంగా వడ్లను ఆరబెట్టి, తాలు తప్ప లేకుండా తీసుకురావాలని శ్యామ్ సుందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షురాలు శనిగరం రజిత, ఏఈవో మద్ది నరేష్, సీఈవో ఏడవెల్లి రాజిరెడ్డి, పాలకవర్గ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వొడితల ప్రణవ్




**హుజురాబాద్, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి :**

హుజురాబాద్ పట్టణంలోని ఎమ్మార్ కన్వెన్షన్ హాల్ లో దండేపల్లి గ్రామానికి చెందిన మంద సంధ్య – రమేష్ దంపతుల కుమారుడు అద్విత్ గౌడ్ మొదటి సంవత్సర జన్మదిన వేడుకలు నిర్వహించగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ముఖ్యఅతిథిగా హాజరై చిరంజీవి అద్విత్ గౌడ్ ని ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో మంద సామ్రాజ్యం, నెరేళ్ళ కుమారస్వామి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# సైబర్ క్రైమ్ కేసుల చేదనలో రాష్ట్రంలో కరీంనగర్ కు మూడవ స్థానం

(మొదటి పేజీ తరువాయి... )



ఉక్కు పాదం మోపి, క్షేత్రస్థాయిలో ఫలితాలనిచ్చే విధంగా చర్యలు ఉండాలని సూచించారు. స్థానిక ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందేలా చూసుకోవాలన్నారు.శాంతి భద్రతల సమస్యలు ఉన్నట్లయితే వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు.తరుచూ నేరాలు జరిగే ప్రాంతాల్లో ఎక్కువ దృష్టి పెట్టి వాటిని అరికట్టేలా కృషి చేయాలన్నారు.డయల్ 100 ద్వారా వచ్చే ప్రతీ ఫిర్యాదును వాస్తవంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ఏదైనా సమస్య తలెత్తినదని తెలిసిన వెంటనే స్పదించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితోపాటు ప్రజలను మోసం చేసే వారి పై ఖచ్చితంగా షీట్లను తెరవాలన్నారు.ఇటీవల అక్రమ గంజాయి రవాణా మరియు వాడకం పెరిగిపోతున్నందున దానిని అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేకంగా కమిషనరేట్ స్థాయిలో నార్కోటిక్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేశామని,దాని సహాయంతో క్షేత్రస్థాయిలో ఎన్.డి.పి.ఎస్. ఆక్ట్ ద్వారా కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి పట్టుపడిన సమయంలో వారిపై నమోదు చేసిన కేసు వీగిపోకుండా, నిందితుడికి శిక్ష పడేవిధంగా టి జి నాబ్ వారు ప్రవేశపెట్టిన నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.సైబర్ నేరాలు కూడా పెరిగిపోతున్నందున వాటి నియంత్రణ అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ స్టేషన్ల వారీగా సైబర్ వారియర్ లను నియమించామని, సంబంధిత పోలీస్ స్టేషన్లో సైబర్ నేరం జరిగిందని తెలిసిన వెంటనే వారు స్పందించి , బాధితులకు సహకరించి 1930 కి , ఎన్.సి.ఆర్.బి పోర్టల్ కి సమాచారం అందించి అకనాలెడ్జ్ ని పొందాలని, దాని ఆధారంగా పోగొట్టుకున్న సొత్తును తిరిగి తెప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.కమీషనరేట్ స్థాయిలో సైబర్ నేరాలను అరికట్టేందుకు సైబర్ క్రైమ్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యాలయం ఎప్పటికప్పుడు కమీషనరేట్ స్థాయిలో జరిగే నేరాలు అడ్డుకట్టవేసేందుకు పనిచేస్తుందన్నారు.ఇప్పటి వరకు ఛేదించిన సైబర్ క్రైమ్ కేసులు బాధితుల సొత్తును తిరిగి ఇప్పించుటలో రాష్ట్రంలో కరీంనగర్ కమీషనరేట్ రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచినందున రాష్ట్రస్థాయి అధికారులు అభినందించారని తెలిపారు.డివిజన్ల వారిగా రోడ్డు ప్రమాదాల పై సమీక్ష చేసారు. ఒకే చోట పలుసార్లు ప్రమాదాలు జరిగే చోటును హాట్ స్పాట్ గా గుర్తించి, వాటికీ గల కారణాలను తెలుసుకుని అవసరమైతే ఇతర శాఖల సమన్వయం తో సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు.కమీషనరేట్ వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల వారీగా చాలా కాలంగా పెండింగ్ లో వున్న కేసుల వివరాలు , అందుకు గల కారణాలను తెలుసుకున్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అలాగే పెండింగ్ వారెంట్లను ముఖ్యంగా భౌతిక నేరాలకు సంబందించిన వాటిని అమలయ్యేలా చూడాలన్నారు.అక్రమ ఇసుక రవాణా , పి డి ఎస్ బియ్యం , పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం మొదలగు వాటిపై ఉక్కు పాదం మోపాలన్నారు. పట్టుబడిన వారిపై సంబంధిత కేసులు నమోదు చేయటమే గాక, వీలైనంత తొందరగా ఛార్జ్ షీట్లు సైతం దాఖలు చేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీలు శ్రీనివాస్ (సి.ఎస్.బి), నరేందర్, వెంకటరమణ, విజయ్ కుమార్, వేణుగోపాల్ , కాశయ్య, మాధవి , సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ నర్సింహా రెడ్డి లతో పాటుగా సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**జమ్మికుంట, అక్టోబర్25, ప్రజాజ్యోతి :**

జమ్మికుంట పోలీసులు పెట్రోలింగ్ లో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కృషివిజ్ఞాన కేంద్రం వద్ద సుమారు ఉదయం 7:30కి ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 02 బిఈ 9982 అను ట్రాక్టర్ విలాసాగర్ నుండి జమ్మికుంట వైపునకు వస్తుండగా పోలీసు అధికారులు అనుమతి పత్రాలు చూపమనగా సరైన అనుమతి పత్రాలు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్న్ ని పోలీసు స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ గరిగంటి రాజేందర్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి ట్రాక్టర్ స్వాధీన పరుచుకున్నట్లు జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు..

# నూతన మార్కెట్ కమిటీని చైర్మన్ ని సన్మానించిన రేగొండ రాజేష్



**మల్లాపూర్, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

మల్లాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం చేసిన చేర్మెన్ అనతడుపుల పుష్పలత–నర్సయ్య,వైస్ చేర్మెన్ ఇట్టేడి నారాయణ రెడ్డి, డైరెక్టర్గ నూతిపల్లి రాజాం, రాములు, రాజారెడ్డి, గంగారెడ్డి, రాజేందర్, రాదా, శ్రీనివాస్, వాసురం, బొల్లెం అక్షయ, జామిలోద్దీన్, శ్రీనివాస్ లను విజయ హాస్పిటల్ డాక్టర్ రేగొండ రాజేష్ సన్మానించారు.అనంతరం కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, అడ్లూరి లక్షణ్, జువ్వాడి కృష్ణరావులను సన్మానించడం జరిగింది.ఇక్కడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ అంగన్వాడీ సెంటర్లో శుక్రవారం సభ





**చిగురుమామిడి , అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

చిగురుమామిడి మండలం కొండాపూర్ అంగన్వాడీ సెంటర్లో శుక్రవారం సభ నిర్వహించడం జరిగింది, గర్భిణీ స్త్రీ ఐరన్ కాల్షియం ప్రోటీన్ కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారం అంగన్వాడి సెంటర్లో అందిస్తున్నామని, గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్వాడి సెంటర్ కి వచ్చి ఆహారం తినాలని, సరైన పోషక ఆహారం తీసుకోవాలని, అప్పుడే పుట్టిన బిడ్డ ఆరోగ్య వంతమైన బిడ్డను, కంటోంది అని, సూపర్వైజర్ రమాదేవి వివరించారు, ఇందులో భాగంగా,0 నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలు, తల్లి గాని తండ్రి గానికోల్పోయిన పిల్లలు, పిల్లల సమస్యలు గానీ,తల్లుల సమస్యలు గానీ, 1098 పిల్లల హెల్ప్ లైన్, 181 మహిళల వేల్పలేను, వివరించడం జరిగింది, ఇందులో పాల్గొన్నవాళ్లు గ్రామ ప్రత్యేక అధికారి నిరంజన్ గారు,స్కూలు హెచ్ఎం గారు, ఏ ఎన్ ఎం, అంగన్వాడీ టీచర్ శారదా,ఆశ ,తల్లులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో బహుజనులు రాజ్యాధికారం చేపట్టాల్సిందే

## ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్

**పెద్దపల్లి / సుల్తానాబాద్, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**



3న కాన్సిరాం ప్రాంగణం కేబిఆర్ ఫంక్షన్‌హాల్ ఆదిభట్ల హైదరాబాదులో జరిగే ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం ఒకటవ ప్లీనరీ విజయవంతం చేయాలని శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ హాజరు కాగా జిల్లా కన్వీనర్ కనకం గణేష్ జిల్లా కో కన్వీనర్ న్యాతరి శ్రీనివాస్ మహారాజ్ జిల్లా కార్యదర్శి ఎదుల్ల శంకరయ్య మహారాజ్ ఆవు నూరి సతీష్ మహారాజ్ క్యాదాసీ రమేష్ మహారాజ్ ఇతర జిల్లా మండల నాయకులు హాజరై మాట్లాడారు. తెలంగాణలో ఉన్న90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజల మనోభావాల మేరకు రానున్నరోజులలో బహుజనరాజ్యాన్ని స్థాపించాలన్న ఏకైక లక్ష్యంతో ధర్మ సమాజ్ పార్టీ ని వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహరాజ్ గత 13 సంవత్సరాలుగా నిర్మాణం చేసి రాజకీయ పార్టీగా అవతరించి మొదటి ప్లీనరీని విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా నవంబర్ మూడున ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని పార్టీలు అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తున్న నేటి తరుణంలో మొట్టమొదటిసారిగా 2023 మార్చ్ 15న సమాజంలో ఉన్న 90% బీసీ ఎస్సీ ఎస్టీ పీడిత ప్రజల కోసం వారి ఆత్మ గౌరవం అధికారం కోసం అగ్రవర్ణ భూస్వామ్య రాజకీయ వ్యవస్థ పై యుద్ధం చేయడానికి ధర్మం కోసం ధర్మ సమాజ్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ పేర్కొన్నారు. పది శాతం లేని అగ్రవర్ణాలు రాజకీయఅధికారాన్ని చేపట్టుతూ విద్య వైద్యం ఉపాధి లేని దారిద్ర జీవితం గడుపుతున్న ప్రజలకు విముక్తి కలిగించేందుకు ధర్మ సమాజ్ పార్టీ ముందుకు వచ్చిందని అన్నివర్గాలు ఆదరించాలని కోరారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో పేదల రాజ్యాన్ని నిర్మాణం చేయాల్సిందేనని ప్రకటించారు. అగ్రకుల రాజకీయ పార్టీలపై బీసీ ఎస్సీ ఎస్టీలు నిరంతరం పోరాటం చేయాలని అప్పుడే రాజ్యాధికారం సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. నవంబర్ మూడున జరిగే ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం ఒకటవ ప్లీనరీ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మేధావులు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని శ్రీకాంత్ మహారాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కనకం గణేష్ మహారాజ్ జిల్లా కో కన్వీనర్ న్యాతరి శ్రీనివాస్ మహారాజ్ జిల్లా కార్యదర్శులు ఆవు నూరి సతీష్ మహారాజ్ ఏధుల్ల శంకరయ్య మహారాజ్ క్యాధసి రమేష్ మహారాజ్ మంథని రమేష్ మహారాజ్ కృష్ణమహారాజ్ రాజుమహారాజ్ అవినాష్ మహారాజ్ నగేష్ మహారాజ్ విక్రమ్ మహారాజ్ రేవంత్ మహారాజ్ ముఖేష్ మహారాజ్ ఆంజనేయులు మహారాజ్ రమేష్ మహారాజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల మండల కన్వీనర్ గా పిల్లి రవి యాదవ్

**వీణవంక, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**



ప్రజా సంఘాల సమన్వయ కమిటీ వీణవంక మండల కరీంనగర్ గా పిల్లి రవి యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా జునూతుల జనార్దన్ రెడ్డి, కండే సదయ్య, మహంకాళి కొమురయ్య, మర్రి రవీందర్, కాల్వ సమ్మయ్య, ఆశీర్వాదం, బిజిగిరి సుధాకర్, పోతరవెన రవి, దాసరపు వెంకటేష్, వరి



కోలు కృష్ణలు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో కన్వీనర్ గా ఎన్నుకున్న ప్రజాసంఘాల నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్మించి హక్కులు సాధించుకుంటామని అన్నారు. మండలంలోని ప్రజా సమస్యలను గుర్తించి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

## బీసీల అభివృద్ధి, సంక్షేమమే తమ ఫెడరేషన్ లక్ష్యం

### అసెంబ్లీ అధ్యక్షులుగా పంజాల తిరుపతి గౌడ్



**హుజూరాబాద్, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

బీసీల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఉద్యమిస్తుందని నూతనంగా నియమితులైన హుజూరాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు పంజాల తిరుపతిగౌడ్ అన్నారు. బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ అసెంబ్లీ అధ్యక్షులుగా హుజురాబాద్ మండల పరిధిలోని చెల్పూర్ గ్రామానికి చెందిన పంజాల తిరుపతిగౌడ్‌ను నియమిస్తూ ఆ సంఘం అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నియామక పత్రం అందజేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామగ్రామాన బీసీలను సంఘటితం చేయాలని, తమ హక్కులను సాధించుకునే దిశగా బీసీలను చైతన్యపర్చాలని జక్కని సూచించారు. ఈ సందర్భంగా పంజాల తిరుపతిగౌడ్ మాట్లాడుతూ, బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ తన పై పెట్టుకున్న నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పట్టుదలతో పని చేస్తానని, గ్రామగ్రామాన కమిటీలను నియమిస్తూ బీసీలను చైతన్యపరుస్తూ ముందుకు సాగుతానన్నారు. తనకు ఈ పదవిని అప్పగించిన జక్కని సంజయ్ కుమార్ కు, ఫెడరేషన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సెగ్రేషన్ షెడ్డు పూర్తిస్థాయిలో వినియోగించాలి

### కల్వచర్లలో డీఎల్పీఓ కొమ్మేర సతీష్ పర్యటన



**రామగిరి, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

గ్రామాల్లో నిర్మించిన సెగ్రేషన్ షెడ్లను పూర్తిస్థాయిలో వినియోగించాలనీ డీఎల్పీఓ కొమ్మేర.సతీష్ సూచించారు. శుక్రవారం మండలంలోని కల్వచెర్ల గ్రామంలో మంథని డీఎల్పీఓ కొమ్మేర.సతీష్ పర్యటించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వాహన సరిగ్గా ఉండాలని ఆదేశించారు. గ్రామంలోని కంపోస్ట్ ఎరువు కొరకు నిర్మించిన సెగ్రేషన్ షెడ్డు పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. నవంబర్ నెల ఆఖరిలోగా ఇంటి పన్ను వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్సులు చేయాలని సూచించారు. గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించారు.

## నగరంలోని 56 వ డివిజన్లో బీజేపీ సభ్యత్వ సేకరణ



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

నగరంలోని 56వ డివిజన్లోని 176 357 బూతులలో బిజెపి నాయకులు సభ్యత్వ సేకరణలో భాగంగా ఇంటింటా తిరుగుతూ బిజెపి సభ్యత్వం చేపించడం జరిగింది, ప్రధానమంత్రి మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర మంత్రి బండి సంజయ్ జిల్లాలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటి ఇంటికి వెళ్లి సభ్యత్వం సేకరిస్తూ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏన్నం ప్రకాష్, నరహరి లక్ష్మారెడ్డి, పాశం నరసింహారెడ్డి, మహిపాల్ రెడ్డి, నరోత్తం రెడ్డి పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడిగా మైస కరుణాకర్

**హుజురాబాద్, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి :**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామ అధ్యక్షుడిగా మైస కరుణాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వంతడుపుల బాబు, సభాధ్యక్షులు మాడుగుల ఓదలు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కాట్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా మైస కరుణాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మాడుగుల సురేష్, అంబాల పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి సంఘాల రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శి తోగరు సంపత్, కోశాధికారిగా వేల్పుల అశోక్, ఆర్గనైజర్ రావుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి సబ్బని రమేష్, కార్యవర్గ సభ్యులుగా మైస కుమారస్వామి, మైస సుధాకర్, మాడుగుల వెంకటస్వామి, రావుల వెంకట్, సంగాల రాజు, సంఘాల రవీందర్, మైస శ్రీనివాస్, మైస మల్లయ్య, రాట్ల రవీందర్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మైస కరుణాకర్ మాట్లాడుతూ, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వంద రోజుల పని కల్పనే లక్ష్యం

### ఎంపీడీఓ బద్రి శైలజా రాణి



**రామగిరి, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

ఉపాధి హామీ కూలీలకు వంద రోజులు పని కల్పనే లక్యంగా, గ్రామ సభలు నిర్వహించి, పనులను గుర్తిస్తున్నట్లు ఎంపీడీఓ బద్రి శైలజా రాణి తెలిపారు. శుక్రవారం చందనాపూర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించి రాబోయే 2025-26 సంవత్సరానికి గాను గ్రామ ప్రజలతో చర్చించి పనులను గుర్తించారు.గ్రామంలో జాబ్ కార్డ్ ఉన్న ప్రతీ ఒక్కరు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శైలజ రాణి గ్రామస్తులకు సూచించారు.. గ్రామ పంచాయతీ పరిధిలో ఊట కుంటలో పూడిక తీయుట, చెక్ డ్యామ్స్, డగౌట్ పాండ్ లో పూడిక తీయుట, ఫీడర్ కాలువ పూడిక తీయుట, మైనర్ ఇరిగేషన్ కాలువ పూడిక తీయట వంటి ఉమ్మడి పనులే కాక, వ్యక్తగత పనులైన రైతుల పొలాలల్లోనీ ఊటకుంటలలో పూడిక తీయుట, నాడెపు కంపోస్ట్ పిట్, పశువుల పాకలు, కోళ్ల ఫారం, హార్టికల్చర్ లో భాగముగా రైతుల పొలాలాల్లో పళ్ళతోటల పెంపకం, ఇళ్లల్లో ఇంకుడు గుంతల నిర్మాణా పనులను గుర్తించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శైలజరాణి, ఏపీఓ లక్ష్మణ్, టీఏ అఖిల, పంచాయతీ కార్యదర్శి ఆసియా, ఎఫ్ఏ జహంగీర్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

## బాలికల పాఠశాలకు గ్యాస్ సిలిండర్ అందచేత



**జమ్మికుంట, అక్టోబర్25, ప్రజాజ్యోతి**

జమ్మికుంట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే వంట చేస్తున్న కార్మికులకు తీవ్ర ఇబ్బంది అవుతుందని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ కి తెలుపగా భోజన కార్మికులకు గ్యాస్ సిలిండర్,పొయ్యి అందజేశారు... ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసే వేళలో ఇబ్బందులకు గురవుతున్నారని, విద్యార్థులకు సమయానికి భోజనం అందించడంలో కొంత ఆలస్యం అవుతుందని విద్యార్థులకు సక్రమంగా భోజనం అందించేందుకు వారికి గ్యాస్ అందజేస్తున్నట్లు తెలిపారు... ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 29న ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ సెలెక్షన్స్

**కరీంనగర్ రూరల్, అక్టోబర్25, ప్రజాజ్యోతి**



ఈ నెల 29న ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ సబ్ జూనియర్ గర్ల్స్ సెలెక్షన్స్ నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా అండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వర్ రావు,ప్రధాన కార్యదర్శి బసరవేని లక్ష్మణ్ తెలిపారు,శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బసరవేని లక్ష్మణ్ మాట్లా డుతూ ఈ నెల 29న ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపల్లి (హ )లోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్స్ లో ఉదయం 10 గంటలకు సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు,పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్ కార్డ్,డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ తీసుకొని ఉదయం 10 గంటలకు హాజరు అయ్యి సంయుక్త కార్యదర్శి ఎన్. ప్రభాకర్, పిఈటి శ్రీధర్ కు రిపోర్ట్ చేయాలన్నారు, లేదా 9441925807, 8978995730, 9550942180 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

# విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీయడమే లీడ్ ఉద్దేశ్యం





### పాఠశాలలో ప్రాజెక్టు ల తయారీ వాటి ప్రదర్శన కార్యక్రమం

### న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి

**జమ్మికుంట, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

విద్యార్థుల్లో చదువుతో పాటు వారిలో దాగి ఉన్న విజ్ఞానాన్ని,నైపుణ్యాన్ని వెలికి తీయడమే న్యూ మిలీనియం స్కూల్స్ ప్రధాన ద్యేయం అని పాఠశాల చైర్మన్ మున్సిపట్ల తిరుపతిరెడ్డి అన్నారు.. జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాలలో శుక్రవారం విద్యార్థులచే తయారు చేయబడిన ప్రాజెక్టుల ప్రదర్శన కార్యక్రమం లీడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు..ఈ సందర్భంగా న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతోపాటు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు న్యూ మిలీనియం పాఠశాల యాజమాన్యంతో పాటు, ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు..శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రాజెక్టు ల ప్రదర్శన కార్యాలయంలో విద్యార్థులు ఇంటి వద్ద వారు తయారు చేసిన ప్రాజెక్టులను తీసుకొని వచ్చి పాఠశాలలో ప్రదర్శించారు... ఈ కార్యక్రమానికి అతిధులుగా వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలు ఇతర విద్యార్థులు చేసిన ప్రాజెక్టు లు వీక్షించారు.. విద్యార్థులు ప్రాజెక్టును తయారు చేసిన విధానం వాటితో కలిగే ప్రజనాలు విద్యార్థులు వివరించిన తీరు చూసి తల్లిదండ్రులు విద్యాభిమానులు ఆశ్చర్యపోయారు. పిల్లల్లో ఉన్న నైపుణ్యాన్ని ఈ విధంగా వెలికి తీసి వారిలో నూతన ఉత్సాహాన్ని పెంపొందిస్తున్న న్యూ మిలీనియం స్కూల్స్ యాజమాన్యం ను అభినందించారు. క్రమశిక్షణకు మారుపేరైన న్యూ మిలీనియం విద్యా సంస్థలు విద్యార్థులకు విద్యతోపాటు ఇతర యాక్టివిటీస్ లో కూడా ప్రావీణ్యం పెంపొందించే విధంగా వారికి బోధన చేయడం ఈ పాఠశాలల ప్రత్యేకత అని వారు తెలిపారు.రాబోయే రోజుల్లో ఇంకా అద్భుతమైన కార్యక్రమాలను విద్యార్థులకు నేర్పుతామని, వివిధ స్థాయిల్లో బహుమతులు గెలుచుకునేలా వారికి మా విద్యా బోధన అందిస్తామని మిలీనియం స్కూల్స్ స్కూల్స్ ప్రిన్సిపల్స్ పి విశ్వనాథరెడ్డి, వరుణ్ రెడ్డి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హజార్ ప్రియాంక ,శారద, మినహాజ్, లావణ్య, తిరుపతి రెడ్డి తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# మురళీ థియేటర్లో "లగ్గం "సినిమా సంబరాలు

**జమ్మికుంట, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**




జమ్మికుంట పట్టణంలోని మురళి థియేటర్ లో శుక్రవారం " లగ్గం " సినిమా విడుదల సందర్భంగా చిత్రం దర్శకుడి కుటుంబ సభ్యులు, బంధువులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.కరీంనగర్ జిల్లా వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన చెప్పాల రమేష్ రచయిత, దర్శకునిగా నిర్మించిన లగ్గం సినిమా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదల అయ్యింది. జమ్మికుంట పట్టణంలోని మురళి థియేటర్ లో సినిమా విడుదల అవుతున్న సందర్భంగా డైరెక్టర్ రమేష్ కుటుంబ సభ్యులు,బంధువులు మురళి థియేటర్ వద్ద సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా చిత్ర దర్శకుడి బంధువులు మాట్లాడుతూ, చిన్నతనం నుంచి రమేష్ కు సినిమా రంగం అంటే ఆసక్తి ఎక్కువగా ఉండేదని, ఆసక్తితోనే పదవ తరగతి పూర్తయిన తర్వాత హైదరాబాద్ కు ఉన్నత విద్య కోసం వెళ్లి అక్కడే స్థిరపడ్డట్లు చెప్పారు. రమేష్ కుచిన్నతనం నుంచి కవితలు, కథలు రాయడం అంటే చాలా ఇష్టం అన్నారు. ఉన్నత విద్యను పూర్తి చేసిన తర్వాత సినిమా రంగం వైపు దృష్టి మళ్లించి పలు చిత్రాలకు రచయితగా పనిచేసినట్లు గుర్తు చేశారు. మాటల రచయితగా మీ శ్రేయోభిలాషి చిత్రానికి నంది అవార్డు వచ్చిన విషయాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటామన్నారు. గ్రామీణ నేపథ్యంలో తీసిన లగ్గం మంచి విజయాన్ని సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడి కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం







**మల్లాపూర్ అక్టోబర్ 25, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని కేవీఆర్ ఫంక్షన్ హాల్ లో నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ లు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, పాల్గొన్నారు. వీరి సమక్షంలో నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.చైర్మన్ గా అనతడుపుల పుష్పలత-నర్సయ్య,వైస్ చైర్మన్ గా ఇట్టేడి నారాయణరెడ్డి, డైరెక్టర్లుగా బద్దం రాధా-సుధాకర్ రెడ్డి,నూతిపెల్లి రాజం,కొత్తపెల్లి రాజారెడ్డి,గురిజాల గంగారెడ్డి,నల్ల శ్రీనివాస్,భూక్యవాసురాం,బొల్లం ఆకాంక్ష-రఘు,మహమ్మద్ జమాలుద్దీన్,చౌడారపు శ్రీనివాస్, నాయిని రాజేందర్,నిమ్మల బూమ్ రెడ్డి,చిలివేలి రాములు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ







## ప్రైవేట్ ఉపాధ్యాయుల హెల్త్ కార్డుల మంజూరి కృషి

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి**

తన విద్యా సంస్థల్లో నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లోరాయితీతో పాటు వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి .నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కరీంనగర్ మండలంలోని పలు విద్యాసంస్థల్లో ఓటరు అవగాహన సదస్సునిర్వహించారు.రానున్నపట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యారంగంలో ఆల్ఫోర్స్ సంస్థలను స్థాపించి క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ లక్షలాది మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా,భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది తన కంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ను దక్కించుకున్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను పట్టభద్రులు ఉపాధ్యాయులు నిరుద్యోగులు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి నాలుగు జిల్లాలు పర్యటించానని అన్ని వర్గాల నుండి తనకు సానుకూలంగా స్పందన వస్తుందని అన్నారు.ప్రస్తుతం తాను ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించినట్టు వెల్లడించారు నవంబర్ 6 లోపు ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఓటరు నమోదు సులభతరం చేసేందుకు తాను మిస్డ్ కాల్ క్యాంపియన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.తాము కేటాయించిన నంబర్ కు మిస్డ్ కాల్ చేసినట్లయితే తమ సిబ్బంది నేరుగా వచ్చి ఓటు నమోదుకు సహకరిస్తారని అన్నారు.నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి తాను రాజకీయంలోకి వస్తున్నట్టు తెలిపారు.గత కొన్నిసంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్టత సేవలు అందించారు.ఎమ్మెల్సీగా గెలిస్తే వచ్చే డబ్బులను పట్టభద్రుల అభివృద్ధికి నిరుద్యోగ యువత కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారికి తోడ్పడుతానని ఇప్పటికే ప్రకటించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేషన్ పూర్తయిన వారు తప్పకుండా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషిచేస్తానని తెలిపారు.

# హోంగార్డుల సేవలు అభినందనీయం

### అడిషనల్ డీసీపీ ఏఆర్ అనోక్ జయ్ కుమార్

### హోంగార్డు సంజీవ్ కు ఘనంగా వీడ్కోలు




**కరీంనగర్ క్రైం, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

పోలీసులతో సమానంగా సేవలందిస్తున్న హోంగార్డుల సేవలు అభినందనీయమని అడిషనల్ డీసీపీ ఏ ఆర్ అనోక్ జయ్ కుమార్ అన్నారు.34 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో సేవలందిస్తూ శుక్రవారం పదవి విరమణ పొందిన హోంగార్డు బోనగిరి సంజీవ్ ను అడిషనల్ డీసీపీ ఏఆర్ అనోక్ జయ్ కుమార్ పూలమాల వేసి, శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు, ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (హోంగార్డ్స్) మోడెం సురేష్, హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస అవగాహన సదస్సు





**కోరుట్ల , అక్టోబర్ 25, ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రసిద్ధ వ్యక్తిత్వ వికాస నిపుణులు మహమ్మద్ ముజాహిద్ హాజరై, విద్యార్థులకు స్ఫూర్తిదాయక సలహాలు, సూచనలు అందించారు.సదస్సులో మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ, వ్యక్తిత్వ వికాసం మన శారీరక, మానసిక అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని, విద్యార్థులు తమ జీవితంలో మంచి లక్ష్యాలను సాధించడానికి సరైన ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సమయ పాలన వంటి వ్యక్తిత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు తమ జీవన విధానం, ఆలోచన విధానాన్ని మరింత మెరుగుపరుచుకోవడం ద్వారా ఉన్నత స్థాయిలో చేరుకోవడం సాధ్యమని చెప్పారు.ఒక సమాజంలో మంచి వ్యక్తిత్వంతో ఉన్నవారే మంచి నాయకత్వ గుణాలను ప్రదర్శిస్తారని, ఇది వారి జీవితాల్లో సతత విజయం తీసుకువస్తుందని ఆయన స్పష్టం చేశారు.సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, ప్రతిరోజూ కొంత సమయాన్ని చదువు, శిక్షణకు కేటాయించడం ద్వారా విద్యార్థులు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవచ్చని ఆయన వివరించారు.అంతేకాక, ముజాహిద్ విద్యార్థులకు పలు కఠిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో, వాటిని జయించడంలో వ్యక్తిత్వ వికాసం ఎలా సహాయపడుతుందో గురించి వివరించారు. విద్యార్థులు మంచి వ్యక్తిత్వంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.కార్యక్రమం అనంతరం మహమ్మద్ ముజాహిద్ ని కళాశాల ప్రిన్సిపాల్ గౌస్ ఉర్ రెహమాన్ శాలువాతో సన్మానించారు

# ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన బీసీ నాయకులు



**జగిత్యాల, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7850కోట్లుఫీజురియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం జగిత్యాల జిల్లా బి. సి సంక్షేమ సంఘం జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు వినతి పత్రాన్ని సమర్పించి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి సమస్యలు పరిష్కరించాలని కోరారు ఈ సందర్భంగా బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ, పీజీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో స్కాలర్ షిప్ లు అందని కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురికావల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాని కారణంగా పేద, బడుగు, బలహీన విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లలేక, కళాశాలల్లో సర్టిఫికెట్ ల కోసం వెళ్ళిన తరుణంలో ఫీజు కడితేనే సర్టిఫికెట్ ఇస్తామని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయకపోతే విద్యార్థులకు మద్దతుగా మరింత ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజ బిసి విద్యార్థి జిల్లా నాయకుడు దండుగుల వంశీ, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సలెన్స్ టీచర్ అవార్డు గ్రహీత గుడిమిల్ల బలరాం కి ఆత్మీయ సన్మానం

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

### హైదరాబాద్ లో ఎక్సలెన్స్ టీచర్ అవార్డుకు ఎంపిక




**జమ్మికుంట, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందిస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఎస్ జి టి టీచర్ గుడిమల్ల బలరాం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపికైనా సందర్భంగా ఉమ్మడి జమ్మికుంట ప్రాథమిక పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులు యం ఆర్ సి కార్యాలయం వద్ద ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సెప్టెంబర్ 5 న తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులలో కరీంనగర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై కలెక్టర్, డివో చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహించి, శారద ఎడ్యుకేషన్ సొసైటీ, స్కై లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం లో గుడిమిల్ల బలరాం టీచర్ ఎక్సలెన్స్ అవార్డు కు ఎంపికై హైదరాబాద్ లోనీ బిర్లా మందిర్ ఆడిటోరియంలో గుడిమిల్ల బలరాం అవార్డు అందుకొని జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలకు గౌరవం పెంచిన గుడిమిల్ల బలరాం ని ఆత్మీయంగా ఘనంగా సన్మానించడం సంతోషంగా ఉందన్నారు....ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అంతం రాజిరెడ్డి,దెబ్బేట రవీందర్, ,ఏబూసి శ్రీనివాస్, పురుషోత్తం మూర్తి,ఎం.డి రజాక్ పాషా,యం.నాగరాజు, డి నాగరాజు, , జి.కుమారస్వామి,సంద శ్రీదర్, జె.వీరస్వామి, పల్లె రాం రెడ్డి యం ఆర్ సి బృందం పాల్గొన్నారు...

# ఆరోగ్య కేంద్రం పరిశీలన

**కొడిమ్యాల, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

మండలం పూడూర్ గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా.సమీయొద్దీన్ పరిశీలించడం జరిగింది.ఆరోగ్య మందిర్ నేషనల్ క్వాలిటీ ఆస్యూరెన్స్ స్టాండర్డ్స్ కి ఎంపికైన సందర్భంగా పెండింగులో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి,ఎన్క్యూఏఎస్ కు పూడూర్ ఆరోగ్యకేంద్రం ఎంపికయ్యేలా అందరూ పనిచేయాలని తెలిపారు.జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా శ్రీనివాస్,డిపిఓ రవీందర్,మండల వైద్యాధికారిని డా.పరమేశ్వరి,సి హెచ్ ఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## రోళ్ళవాగు ప్రాజెక్ట్ ను సందర్శించిన కలెక్టర్

### బీర్పూర్ మండలంలో 136.81 కోట్ల వ్యయంతో నిర్మాణం



**జగిత్యాల, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి:**

శుక్రవారం రోజున బీర్ పూర్ మండలంలో రోళ్ళవాగు ప్రాజెక్టు నిర్మాణ పనులను జగిత్యాల ఆర్డీఓ శ్రీనివాస్ తొ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు వివరాలను, నిర్మాణ పనులను మరియు ప్రాజెక్ట్ సామర్ధ్యత ను 0.250 TMC నుండి 0.949 TMC పెంచడం వలన మునుగు అటవీ భూములకు బదులుగా ఇచ్చే ప్రభుత్వ భూముల గురించి, అటవీ అనుమతుల ప్రక్రియ గురించి నీటి పారుదల శాఖ, అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ప్రాజెక్ట్ పూర్తి కావడానికి కావలసిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముంపుకు గురి అవుతున్న చెట్ల లెక్కింపు పనులను పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి, నీటిపారుదల శాఖ డీఇఇ చక్రు నాయక్, ఫారెస్ట్ రేంజ్ అధికారి, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన అబ్దుల్ ఖాదర్ కు సన్మానం

### 2009 లో సేవ పథకం, 2023 లో ఉత్తమ సేవ పథకం అవార్డు పొందారు

### వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ వాసిద్ ఆధ్వర్యంలో సన్మానం





**కోరుట్ల, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

హైదరాబాద్ సెక్రటేరియట్ లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ ఖాదర్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన సందర్భంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ వాసిద్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ లో ఎన్నికైన 23 సంవత్సరాలు నుండి హైదరాబాదులో విధులు నిర్వహిస్తూ 2009లో సేవా పథకం , 2023లో ఉత్తమ సేవ పథకం పొందరు అని అన్నారు ఈ కార్యక్రమంలో హాజీ పూర రెండో వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముస్బిత్, 15వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నజ్జు, అబ్దుల్ ఖదీర్( పాష), అబ్దుల్ వాజిద్, అలీం,ఆదిల్, షౌకత్ ఖురైషి, శారు, తదితరులు పాల్గొన్నారు

# సర్వ రోగ నివారిణి స్వర్ణ ప్రాషణ

**కోరుట్ల, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**





కోరుట్ల పట్టణంలో దేవా ఆయుర్వేద హాస్పిటల్ మరియు కోరుట్ల మెడికల్ అండ్ ఆయుర్వేదిక్ స్టోర్స్ లో ఈ రోజు నిర్వహించిన స్వర్ణ ప్రాషణ శిబిరానికి అధిక సంఖ్యలో పిల్లలు హాజరై స్వర్ణ ప్రాషణ ఔషధాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ రావనవేణి ప్రభాకర్ మాట్లాడుతూ దాదాపు ఏడు నెలలుగా పిల్లలు ఈ స్వర్ణ ప్రాషణ ఔషధాన్ని తీసుకుంటున్నారు. పిల్లల్లో చాల మంచి ఫలితాలు వస్తున్నాయి. తరచూ వచ్చే జలుబు , దగ్గు మరియు ఇతర సీజనల్ వ్యాధులు ఎక్కువగా రావడం లేదు. పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరిగింది, వాళ్ళ మానసిక ఎదుగుదలలో కూడా మంచి ఫలితాలు వస్తున్నాయి, ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పెరగడం, జీర్ణ సంబంధ విషయాలలో కూడా మంచి మెరుగైన ఫలితాలు వస్తున్నాయి. కావున ఈ ఔషధం పిల్లల్లో ఒక సర్వరోగ నివారిణి లాగ పని చేస్తుందని చెప్పారు. ఈ ఔషధాన్ని ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున వేస్తాము. ప్రతి నెలా క్రమం తప్పకుండా 30 నెలలు తీసుకున్నట్లైతే పిల్లల్లో అద్భుతమైన ఫలితాలు కలుగుతాయి. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఈ ఔషధం పై అనేక క్లినికల్ ట్రయల్స్ జరిగాయని ,దేశ వ్యాప్తంగా అన్ని ఆయుర్వేద హాస్పిటల్ లలో ఈ ఔషధాన్ని ఇస్తున్నారు కావున నిరభ్యంతరంగా పిల్లలకు ఈ ఔషధాన్ని ఇవ్వవచ్చని తెలియజేశారు. మేము దాదాపు పన్నెండు సంవత్సాల నుండి ఈ ఔషధాన్ని మా పేషంట్స్ వాళ్ళ పిల్లలకు ఇస్తున్నాము. ఇతర పిల్లలకు కూడా ఈ ఔషధం చేరాలనే సత్ సంకల్పంతో అతి తక్కువ ధర కేవలం వంద రూపాయలకే ఈ ఔషధాన్ని ఇస్తున్నాము, కావున ప్రజలందరూ ఈ సదవకాశాన్ని ఉపయోంచికోవాలని డా.ప్రభాకర్ తెలియజేశారు. ఈ రోజు దాదాపు నూట యాభై మంది పిల్లలు స్వర్ణ ప్రాషణ ఔషధాన్ని తీసుకున్నారు. కార్యక్రమంలో అక్యుపంక్చర్ థెరపీ, పిజియో థెరపీ నిపుణులు గంప లక్ష్మి నరేష్, హాస్పిటల్ వ్యవస్థాపకులు గంప నరేష్, గంగా సాయబు, రజిత, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తనిఖీ చేసిన డిఐఈఓ వెంకటేశ్వర్లు





**మల్లాపూర్, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**

మల్లాపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా క్లాస్ రూమ్ లో తనిఖీ చేస్తూ విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడారు..అదేవిధంగా కమ్యూనికేషన్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్ వాటి గురించి వివరించారు. భవిష్యత్తులో మీకు ఏ ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగం సంపాదించాలన్న మీకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ తప్పనిసరి ఉండాలని తెలిపారు. అదే విధంగా కళాశాలకు రెగ్యులర్ గా వచ్చి మీ ఉత్తీర్ణత శాతాన్ని కాలేజీ యొక్క ఉత్తిర్ణ శాతాన్ని పెంచాలని కోరారు. అనంతరం ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ అధ్యక్షతన కళాశాల బృందంతో మీటింగ్ ఏర్పాటు చేసి అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి నష్టం జరగకుండా ఈ విద్యా సంవత్సరం సిలబస్ తొందరగా పూర్తి చేసి, ప్రాక్టికల్స్ వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సూచన చేశారు. ఈ మీటింగ్ లో అధ్యాపకులైన తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్ 711 స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నంచర్ల రాజేష్, పి.మహేష్, సంతోష్, ఏ.శ్రీనివాస్, నరేష్, రాజేందర్, రజిత, రాజ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మిక సంఘం మహాసభను జయప్రదం చేయండి

**కోరుట్ల, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి**



బీడీ కార్మిక శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తూ వారి సంక్షేమం హక్కుల కోసం, సమస్యల సాధన కోసం, నిరంతరం పోరాడుతున్న బీడీ కార్మిక సంఘం మల్యాల మండల కేంద్రంలో శనివారం నిర్వహించే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని బీడీ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొక్కుల శాంత, సుతారి రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున శ్రీ ఆంజనేయ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో కొక్కుల శాంత మాట్లాడుతూ 1964న ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి జిల్లాస్థాయి రెండవ మహాసభను మల్యాల మండలంలో ఈనెల 26 నిర్వహిస్తున్నామని, ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. బీడీ పరిశ్రమలోని బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక విధానాలపై, యూనియన్ భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా బీడీ కార్మికులకు కనీస వేతనాలు, జీవో, బీడీ పరిశ్రమ విధించిన ఆంక్షలు, డేంజర్ గుర్తులను తొలగించాలని, జీఎస్టీ పనులను తగ్గించాలని, నెలకు 26 రోజుల పని కల్పించాలని, కేంద్ర ప్రభుత్వ ఈపీఎఫ్ ట్రస్ట్ బోర్డ్ నుండి కార్మికు ర్యాలీ రాజీనామా అనంతరం చెల్లించే కనీస పెన్షన్ 6000 రూపాయలు పెంచాలని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అర్హులైన బీడీ కార్మికులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, సంక్షేమ దావకానలకు తగిన నిధులు కేటాయించి, ఇదివరకు ఇచ్చిన సంక్షేమ పథకాలను కొనసాగించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా అన్ని వర్గాల కార్మికులకు సిబ్బందికి జీవన భృతి 4000 ఇవ్వాలన్నారు. కార్మికులకు గతంలో మాదిరిగా ప్రతినెల కూలీ డబ్బులు కంపెనీ ద్వారా చెల్లించాలన్నారు. మహాసభకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు బాల రాజు చాడ గోవర్ధన్, వెన్న సురేష్ సమన్వయలు పాల్గొంటారని వివరించారు. కావున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిన్న విశ్వనాథం ఎండి ముక్రం, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.